

2 లో..

**నిరంతరం పనిచేసే కమ్యూనిస్టులను సర్పంచ్‌లు గా ఎన్నుకోవాలి**


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు : 14


### గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను

# పారదర్శకంగా చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె కనగల్ మండలం జి. ఎడవెల్లి, ఇస్లాం నగర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ జరిగిన విధానం తెలుసుకొని కౌంటింగ్ ప్రక్రియ కూడా పూర్తిగా ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియలో పాటించవలసిన నిబంధనలు, జాగ్రత్తలు, భద్రతా చర్యలపై అక్కడే విధుల్లో ఉన్న ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లతో మాట్లాడుతూ ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అసలైన బాధ్యత కౌంటింగ్ దశలో ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ప్రక్రియలో జరిగే ప్రతి చర్య ఎన్నికల పారదర్శకతను ప్రతిబింబిస్తుందన్నారు. అందువల్ల ఓట్ల లెక్కింపు లో ఏ చిన్న నిర్లక్ష్యం జరగకుండా...మిగతా 2లో



### పేదలకు ఆరోగ్య భరోసా

## సేవల నాణ్యత పెంచేందుకు పటిష్ట చర్యలు

2 లో..

### డీఎం అండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్

### సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి

## చేస్తా : మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్

**చౌటుప్పల్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

కొయ్యలగూడెం గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని, గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ ఓటర్లను కోరారు. గురువారం ఆమె గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేస్తూ గెలిపించాలని ఓటర్లను కోరారు. "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. సర్పంచ్‌గా గెలిపించి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని, గ్రామ సమస్యల పరిష్కారానికి నిశ్చయంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.



### మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి

## గెలిపించండి.. గరిక సత్యనారాయణ

**రామన్నపేట డిసెంబర్ 11 ప్రజాజ్యోతి**

రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో విస్తృత ప్రచారం మరియు పురవీధుల్లో రోడ్ షో నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ ఉంగరం గుర్తుకే మన ఓటు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్,



కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.



2 లో..

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

### 89.69శాతం పోలింగ్ నమోదు

# గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాలని బ్యాలెట్ బాక్సులు, కవర్‌లు, ఫారంలు, స్టేట్మెంట్‌లు అన్నింటిలో జాగ్రత్తగా వ్యవహరించాలని, బ్యాలెట్ల పరిశీలనలో పారదర్శకత అత్యంత ముఖ్యమని బ్యాలెట్ పేపర్‌ను చెల్లిన ఓటు, చెల్లని ఓటు అని నిర్ణయించే సమయంలో ప్రతి టేబుల్ వద్ద ఆర్ ఓ మరియు ఏ ఆర్ ఓ మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలన్నారు. ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు టేబుల్ సూపర్వైజర్ తక్షణమే ను సంప్రదించి స్పష్టత తీసుకోవాలని చెప్పారు. అభ్యంతరం వచ్చిన ఓటును ప్రత్యేక కవర్లో ఉంచి నోటింగ్‌లు పూర్తి చేయాలన్నారు. ఒక్క చిన్న పొరపాటు తుది ఫలితంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త అవసరమన్నారు. ప్రతి ఓటు ప్రజల నమ్మకానికి ప్రతీక అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కౌంటింగ్ ప్రక్రియను అత్యంత నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం అందరి బాధ్యత అని, ఎవరూ ఒత్తిళ్లకు, ప్రభావాలకు లోనుకావద్దన్నారు. కౌంటింగ్ వేగంగా జరగడం కంటే ఖచ్చితమైన ఫలితాలు రావడం ప్రధాన లక్ష్యమన్నారు. అందువల్ల ప్రతి టేబుల్ వద్ద సిబ్బంది శ్రద్ధగా ఆతురత లేకుండా పని చేయాలన్నారు. అన్ని ఫారంలు, నమోదు పత్రాలు పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే రౌండ్ ఫలితాలను ప్రకటించాలని చెప్పారు. ఫలితాలు పూర్తయిన తర్వాత ఫామ్- 29 ను గెలిచిన అభ్యర్థికి సర్పంచ్ గా ఇవ్వాలని తెలిపారు. జడ్పీ సీఈవో శ్రీనివాస రావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కనగల్ తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎం పీ ఓ సతీష్ కుమార్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా సేవల నాణ్యత పెంచేందుకు పటిష్ట చర్యలు

## డీఎం అండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్

నాగార్జునసాగర్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి



పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటు లో మెరుగైన ప్రాథమిక వైద్య సేవలను అందించడంలో బస్తీ దవఖానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి,వీటిని మరింత బలోపేతం చేసి,ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖా అధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు,గురువారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఉన్న బస్తీ దవఖానను ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి,జిల్లా టి బి నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తిలతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను,మెడిసిన్ స్టాక్ రికార్డును,రోగులకు ఇస్తున్న మందులను పరిశీలించారు. ఎన్ సి డి మరియు ఏ ఎన్ సిల నమోదు ప్రక్రియను,వ్యాక్సినేషన్ మొదలగు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవఖాన పరిధిలో జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలను వారి పొందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. బస్తీ దవాఖాన కొచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి డాక్టర్ హరికృష్ణను ఆదేశించారు, ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖా అధికారి మాట్లాడుతూ బస్తీ దవఖానా కేవలం సాధారణ వైద్య కేంద్రాలుగా కాకుండా,ప్రజల ఆరోగ్యానికి మొదటి ఆశాదీపంగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం,దవఖానాలో అందించే వైద్య సేవలు,ఉచిత మందులు,ప్రాథమిక పరీక్షల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు,బస్తీ దవఖానాల్లో సేవల నాణ్యతను పెంచేందుకు,అధికారుల కృషి,సిబ్బంది అంకితభావంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవఖాన నర్సింగ్ సిబ్బంది ఝాన్సీ,వెంకన్న తదితరులు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే కమ్యూనిస్టులను సర్పంచ్‌లు గా ఎన్నుకోవాలి

## సిపిఎం జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి పిలుపు

రామన్నపేట డిసెంబర్ 11 ప్రజా జ్యోతి



,ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేటువంటి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గ్రామ సర్పంచులుగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు మండలంలోని దుబ్బాక గట్టు నరసింహా, మునిపంపుల బొడ్డుపల్లి వెంకటేశం, ఇస్కిల్ల మేడ బోయిన పద్మ సిపిఐ ఎం సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులను, గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, మనం వేసే ఓటు ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గ్రామంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యల మీద గ్రామ సమస్యల మీద పనిచేసే కమ్యూనిస్టులను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీల దయాకర్, గన్నెబోయిన విజయభాస్కర్, మోషం నరహరి, తోలుపునూరి చంద్రశేఖర్, గుండాల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ బిక్షం, గంటపాక శివ, జంపాల ఉమాపతి, గునుగుంట్ల సత్యనారాయణ, శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి

రామన్నపేట డిసెంబర్ 11 ప్రజా జ్యోతి

అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అధిక నిధులు విడుదల అవుతాయని



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నాడు పలు గ్రామాలలో అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుని గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

89.69శాతం పోలింగ్ నమోదు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని ఎనిమిది మండలాలలో జరిగిన ఎన్నికల్లో 89.69 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఇందులో 7 సర్పంచులు, 198 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 152 సర్పంచులు, 1244 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. జిల్లాలో ఉదయం 9 గంటల వరకు 27.21శాతం, 11 గంటల వరకు 61.75 శాతం, ఒంటి గంట వరకు 87.77 శాతం నమోదు అయింది. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు. ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు.

జిల్లాలో మొత్తంగా 89.69 శాతం పోలింగ్ నమోదు అయింది. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన ఆత్మకూర్ (ఎస్) మండలంలో 89.81శాతం, సూర్యాపేట మండలంలో 90.30శాతం, జాజిరెడ్డిగూడెం మండలంలో 90.72శాతం, మద్దిరాల మండలంలో 89.75శాతం, నాగారం మండలంలో 89.17శాతం, నూతనకల్ మండలంలో 90.87శాతం, తిరుమలగిరి మండలంలో 91.05శాతం, తుంగతుర్తి మండలంలో 86.91శాతం పోలింగ్ నమోదైంది. మొదటి విడత ఎన్నికలు జరిగిన ఎనిమిది మండలాలలో మొత్తం 229227 మంది ఓటర్లలో 205583 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 102631, మహిళలు 102948, ఇతరులు నలుగురు ఉన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటేయడానికి పట్టణాలు,నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు. పెద్ద ఎత్తున సొంతూళ్లకు తరలివచ్చారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాల్లోనూ రద్దీ కనిపించింది. మొత్తం మూడు దశల్లో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత పూర్తి కాగా, మిగిలిన రెండు విడతలు ఈ నెల 14,17వ తేదీలలో ఎన్నికలు జరగనున్నాయి.

# ఎన్నికల జాగారం రాత్రిళ్లు నిద్రపోని పల్లెలు

**వీధికో చలిమంట**

**తమ ఓట్లు ప్రత్యర్థులు**

**కొనకుండా అభ్యర్థుల తిప్పలు**



**చింతలపాలెం, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పల్లెల్లో రాత్రుళ్లు జాగారం వేళైంది. ప్రతి వీధిలో చలిమంటల వెలుగులు, కాపుకాస్తున్న కార్యకర్తలు, అర్ధరాత్రి బైకుల సందడి తో గ్రామాలు రాజకీయ తాకిడితో సందడి సందడిగా మారాయి. పల్లెల్లో రాత్రి పదిన్నర తర్వాత మొదలయ్యే కదలికలు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఒక ఇంటి ముందు అనుమానాస్పదంగా బైక్ ఆగిన క్షణాల్లోనే ఫోన్ కాల్ వెళ్లి, కాసేపటిలో ఇరవైకి పైగా బైకులు అక్కడికి చేరడం%%% ముందు వచ్చిన వారు వెంటనే వేగంగా వెళ్లిపోవడం%%% గత కొన్ని రోజులుగా చాలాచోట్ల కనిపిస్తున్న సాధారణ దృశ్యాలివే, ప్రత్యర్థి వర్గం తమ మద్దతుదారుల మీద డబ్బుతో ప్రభావం చూపకుండా అరికట్టేందుకు ప్రతి వీధిలో అభ్యర్థులు తమ కార్యకర్తలతో కలిసి రాత్రంతా నిఘా పెట్టారు. ఓట్ల రక్షణ కోసం అభ్యర్థులు పడుతున్న తిప్పలు మరింతగా పెరిగాయి. ఒకవైపు ప్రత్యర్థి పార్టీ ఓటర్ల కొనుగోలు యత్నాలు, మరోవైపు తమ ఓట్లను కాపాడుకోవాలన్న కసి, పరుగులతో పల్లెల్లో రాజకీయ వేడి పెరిగింది. సర్పంచ్ ఎన్నికల కారణంగా గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా జాగారాలు సాగుతున్నాయి. చలిమంటల చుట్టూ కాపుకాస్తున్న కార్యకర్తలకు అభ్యర్థులు అవసరమైన భోజనం, నీళ్లు, టీ వంటివన్నీ అందిస్తున్నారు. మహిళలు కూడా కార్యక్రమంలో భాగమై కార్యకర్తల కు సాయమందిస్తున్నారు. ప్రతి వీధి మొదట్లో, చివర చలిమంటల దగ్గర కాపు కాస్తుండగా, అర్ధరాత్రి 12 దాటాక బైకుల రయ్‌తో పల్లెలు మారుమోగుతున్నాయి. రాత్రిపూట కదలికలు పెరిగిపోవడం తో గ్రామాలన్నీ ఎన్నికల జ్వరం పట్టినట్లుగా కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ గెలిస్తే గ్రామాలు అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆంజనేయులు**

**ఆలేరు డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్య పడుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోళ్లను ఆంజనేయులు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం లోని దిలావర్పూర్ గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మారయ్య, ఉపాధ్యక్షుడు బాపు, శివ ,సందీప్, శ్రీధర్, జ్యోతి ,పాండు, నాగయ్య, వెంకటేష్, శ్రీకాంత్ ,పరశురాములు ,సుధీర్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారింది

**పెన్షనర్లు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటం**

**జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్**



**కోదాడ టౌన్,డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

విశ్రాంత ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆహ్వానం మేరకు గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 2025 మార్చి పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన పెన్షన్ రూల్స్ ను సవరిస్తూ పెన్షనర్ల పై పూర్తి అధికారం ప్రభుత్వాలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిని వ్యతిరేకిస్తూ జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కానీ రాష్ట్రంలో పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారిందన్నారు. విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉచిత నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. 2024 మార్చి నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. సభ్యులందరికీ సంక్షేమం సమస్యల పరిష్కారం కొరకు జాతీయ పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కోదాడ యూనిట్ సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, రాజేంద్ర బాబు, లింగన్న, ప్రభాకర్, పొట్ట జగన్మోహన్,జానయ్య, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, భ్రమరాంబా, శోభ, నరసయ్య పాల్గొన్నారు.

# ద్వారకుంటలో కాంగ్రెస్ అభివృద్ధి జెండా

**ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి**

**చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి సురేష్ స్పష్టం**



**కోదాడ టౌన్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాలకి సురేష్ అన్నారు. గురువారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ ప్రజలతో సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎర్రవరం అభివృద్ధికి కాంగ్రెస్ నే అండ మంగమ్మనే గెలిపిద్దాం.. మాజీ సర్పంచ్ సుబ్బారావు





**కోదాడ టౌన్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

ఎర్రవరం గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు కోరారు. గురువారం గ్రామంలో నిర్వహించిన గడపగడప ప్రచారంలో ఆయన మాట్లాడారు.గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సక్రమ అమలుకు కాంగ్రెస్ పార్టీనే హామీ ఇస్తుందని తెలిపారు. పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండెం మంగమ్మకు గ్రామస్తులు ఆశీర్వాదం అందించాలని సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓట్ల కోసం.. పొలాలబాట పట్టిన సర్పంచ్ అభ్యర్థి

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల తోడ్పాటుతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానంటున్న బెజ్జం సాయి



దామరచర్ల, డిసెంబర్ 11,( ప్రజాజ్యోతి ):

ప్రచారం తుది అంకానికి చేరుకుంటున్న వేళ,సమయం కాకుండా పొలాల బాట పట్టి ఓట్లను అభ్యర్థిస్తూ ఆకర్షిస్తున్నాడు మండలంలోని దిలావర్ పూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బెజ్జం సైదులు (సాయి). ఆయకట్టు ప్రాంతంలో పొలం పనులు ముమ్మరంగా కొనసాగుతుండగా, నాట్లు వేసేందుకు ఉదయం పూటనే జనాలు పొలాలకు వెళుతున్నారు. ఈ క్రమంలో పొలాల వద్దకే వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా బెజ్జం సాయి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎంపీ రఘువీర్ రెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని, గతంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయానని, తిరిగి ఎంపీటీసీగా గెలిచినప్పటికీ, అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన అభివృద్ధి కావడంతో గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వలేదని అన్నారు. నిధులను తొక్కిపట్టి గ్రామ అభివృద్ధిని ఆటంకపరిచారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, గ్రామాన్ని కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలంటే తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# హామీల అమలు చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలి

## - మాజీ ఎమ్మెల్యే ఎన్ భాస్కర్ రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 11,( ప్రజాజ్యోతి ):

ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు.గురువారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలంలో ఉల్సాయిపాలెం, బాల్నేపల్లి,మొల్కచర్ల, బంగారికుంటతండా గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్నినిర్వహించారు. ఈ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ప్రజాసంక్షే మాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఉల్సాయిపాలెం-అభ్యర్థి ధనావత్ బాలాజీ నాయక్, బాల్నేపల్లి అభ్యర్థి ముత్యాలి బాలాజీ నాయక్, మొల్కచర్ల- అభ్యర్థి ముని నాయక్, బంగారికుంటతండా- అభ్యర్థి కుర్ర శ్రీను నాయక్ వార్డు మెంబర్లు గా బరి లో వున్న అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా నెరవేర్చలేదన్నారు. ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పారు.కావునపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ధనావత్ బాలాజీ నాయక్,కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి, కుర్ర శ్రీను నాయక్, పెరుమాళ్ళ శ్రీనివాస్, కనిగిరి శ్రీను, స్వామి నాయక్, వడిత్య శివనాయక్, అంచ సాంబశివరావు, లచ్చు నాయక్, భిక్షా నాయక్, రామకోటి నాయక్, మేష్య నాయక్, చిన్న నాయక్ వార్డు మెంబర్లు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు



# ఎంపీ చామల కార్పస్ ఫండ్ కోసం కేంద్రానికి విజ్ఞప్తి



భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి)

యాదాద్రి%-%భువనగిరి జిల్లా పోచంపల్లి చేనేత రంగం సమస్యలను పరిష్కరించేందుకు పోచంపల్లి టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు గత నెల నవంబర్ 27న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు భారత లవ్ కుమార్, ప్రొఫెసర్ తడక యాదగిరి పోచంపల్లి జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జి.ఐ) హక్కులను ఉల్లంఘిస్తూ ఇతర ప్రాంతాల్లో తయారవుతున్న ఇక్కత్ వస్త్రాలు, ప్రింటెడ్ చీరల ఉత్పత్తి మరియు విక్రయాలను అరికట్టేందుకు కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భూదాన్ పోచంపల్లి చేనేత బ్రాండ్‌ను రక్షించడానికి, అసలైన జి.ఐ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఈ కార్పస్ ఫండ్ అత్యవసరమని వారు వివరించారు. దీనిద్వారా నకిలీ ఉత్పత్తుల నియంత్రణ, ప్రమాణాల అమలు, ప్రామాణిక లేబెలింగ్, మార్కెటింగ్‌లో పారదర్శకత సాధ్యమవుతుందని ప్రతినిధులు సూచించారు. సంఘం విజ్ఞప్తికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం జరిగిన టెక్స్టైల్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను ఆయన స్వయంగా కలిసి పోచంపల్లి జి.ఐ సమస్యను ప్రస్తావించి, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారికంగా కోరారు. ఎంపీ చామల కిరణ్ ముందడుగుకు టై అండ్ డై అసోసియేషన్‌తో పాటు పోచంపల్లి చేనేత సంస్థలు కృతజ్ఞతలు తెలిపారు. పోచంపల్లి ప్రత్యేకత, చేనేత కార్మికుల జీవనోపాధి రక్షణ కోసం కార్పస్ ఫండ్ అమలు అయ్యే వరకు ఎంపీ నిరంతర కృషి చేస్తారని వారు అభిలషించారు.

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

**- సర్పంచ్ అభ్యర్థి గోరుగంటి సువర్ణ రవీందర్**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి)

మండలంలోని దంతూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసిన కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోరుగంటి సువర్ణ రవీందర్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే, గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.. సర్పంచ్ అభ్యర్థి చెరక సంధ్య శ్రీను

-'ఉంగరం' గుర్తుపై ఓటేసి గెలిపించాలి...



నిడమానూరు, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):

'ప్రజా సమస్యలపై సత్వరమే స్పందిస్తా.. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో సోమావారిగూడెం గ్రామాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుపుతా అని సర్పంచ్ అభ్యర్థి చెరక సంధ్య శ్రీను అన్నారు. గ్రామంలో గురువారం ఆమెతో పాటు కుటుంబ సభ్యులంతా ఇంటింటా తిరుగుతూ 'ఉంగరం' గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చెరక సంధ్య శ్రీను అన్నారు. సోమవారిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరక శ్రీను మాట్లాడుతూ త్రాగునీటి ఇబ్బందులను గుర్తించి సొంతంగా బోర్ ,మోటార్ నూతనంగా మంజూరు చేయించారు.అదేవిధంగా విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా గ్రామానికి 25కేవి సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు . అదేవిధంగా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేసే చెరక సంధ్య శ్రీను ఉంగరం గుర్తుకే ఓటేయాలని అభ్యర్థించారు.

# సంస్థాన్ నారాయణపూర్ మండలంలో.. ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎన్నికల ప్రచారం ఊపు అందుకుంది. గ్రామాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచార హోరు సాగుతున్నది. ఇంటింటికి తిరుగుతూ తమకు వచ్చిన గుర్తులను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచార రథాలను వీధుల లో తిప్పుతూ పాటల ద్వారా హోరెత్తిస్తున్నారు. అభ్యర్థులు ఎవరికి వారు గెలిపించాలంటూ ప్రజలను ఇంటింటికి తిరిగి వేడుకుంటున్నారు. అండగా ఉంటామని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు. గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరిస్తామంటూ వివరిస్తున్నారు. మండల కేంద్రంలో బిజెపి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి కత్తెర గుర్తుకు ఓటెయ్యాలని, సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్వేల్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నలుపరాజు పద్మ స్వామి బ్యాట్ గుర్తుకు ఓటెయ్యాలని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని వివరిస్తున్నారు. పుట్టపాక లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి మద్రి వసంత విస్తృత ప్రచారం చేస్తున్నారు.



# విద్య, వైద్య రంగాల అభివృద్ధి నా లక్ష్యం: కొత్త శిరీష ధనరాజ్

### గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామంలో అభివృద్ధి కొంటుపడింది



చౌటుప్పల్, డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి )

గ్రామంలో విద్య, వైద్య సేవలను మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని బీజేపీ%-% బిఆర్ఎస్ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొత్త శిరీష - ధనరాజ్ చెప్పారు.గురువారం దేవలమ్మ నాగారం లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా శిరీష ధనరాజ్ మాట్లాడుతూగత 30 సంవత్సరాలుగా పాలకులు మారినా మా గ్రామం మాత్రం అభివృద్ధి చెందలేదు. అండర్గ్రౌండ్ డ్రైనేజీ లేదు, వీధి లైట్లు లేవు. ఈ కారణంగా గ్రామం చాలా వెనుకబడి ఉంది అని తెలిపారు.తనను సర్పంచ్గా గెలిపిస్తే, గ్రామంలో అత్యవసర సేవలను నిమ్మితం హంబులెన్స్, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామం లో డ్రైనేజీ, వీధి లైట్లు, విద్యా%-%వైద్య సదుపాయాలన్నింటినీ అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... గ్రామనికి సేవచేసే భాగ్యం కల్పించండి

### - సర్పంచ్ అభ్యర్థి జక్కుల దశరథ యాదవ్



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశ్ముఖి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జక్కుల దశరథ యాదవ్ గ్రామ అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. గ్రామంలోని ప్రతి వర్గం ప్రజల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాను ఎన్నికైన పక్షంలో ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి వీధికి వీధిదీపాలు, వృద్ధులు%-%వికలాంగులకు పథకాల ప్రయోజనాలు, పేద విద్యార్థులకు అండ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కుటీర పరిశ్రమల ప్రోత్సాహం, నాలుగు నెలలకు ఒకసారి వైద్య శిబిరాలు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, విస్తృతంగా చెట్ల నాటకం చేపడతానని చెప్పారు. బడి, దేవాలయాలు, లైబ్రరీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని, గ్రామానికి ప్రత్యేక వైద్యశాల నిర్మాణం, శ్రీకృష్ణ దేవాలయ ప్రతిపాదనపై కృషి చేస్తానని తెలిపారు. గ్రామ యువతులు%-%ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే నిబద్ధతను వ్యక్తం చేశారు. "మీ ఆశీర్వాదంతో గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి మార్గంలో నడిపే అవకాశం ఇవ్వండి" అని దశరథ యాదవ్ గ్రామ ప్రజలను కోరారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మదారిగూడెంలో ఎన్నికల ప్రచారం

హాలియా,డిసెంబర్11(ప్రజా జ్యోతి)

ఈనెల 14 న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మదారిగూడెంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి,వెంపటి శ్రీనివాస్ రాజా రమేష్ యాదవ్,మజాహర్ మోహినిద్దీన్,రిక్కల కొండారెడ్డి, రావుల శ్రీనివాస్,పోషం శ్రీనివాస్ గౌడ్,రిక్కల వెంకట్ రెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ,షేక్ సర్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభ్యర్థుల గెలుపు కోరుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సుడిగాలి పర్యటన





**మిర్యాలగూడ, డిసెంబర్ 11,( ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గురువారం నియోజక వర్గంలోని పలు గ్రామాల లో సుడిగాలి పర్యటన చేశారు. ప్రచారం పరిసమాప్తి ముంచుకు వస్తున్న వేళమిర్యాలగూడ మండలంలోనిదొండవారిగూడెం, తక్కెళ్ళపాడు తండా,ఊట్లపల్లి, జంకు తండ, వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్ నగర్, దుబ్బ తండా, సామ్యా గాని తండా, టీక్యా తండా,సీత్యా తండాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం లాగా తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఇప్పటికే ఆరు హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ప్రజలు స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. గ్రామ అభివృద్ధికి నిత్యం శ్రమిస్తాను

– సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి)**

మెహర్‌నగర్ గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్ గ్రామాభివృద్ధినే తమ ప్రధాన ధ్యేయంగా ప్రకటించారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే, అన్ని రంగాల్లో మెహర్‌నగర్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటానని శ్రీలత చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత, స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం, విద్య%–%వైద్య రంగాల పురోగతిపై దృష్టి సారిస్తానని వెల్లడించారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే మంచి పరిపాలనతో, గ్రామ అభివృద్ధికి ప్రతిరోజూ శ్రమించడం నా లక్ష్యం” అని ఆకుల శ్రీలత మధుసూదన్ అన్నారు.

# ఆపన్న హస్తానికే మా ఓటు అంటున్న వెల్లంకి గ్రామం

## అన్నా అంటే నేనున్నా అనే వ్యక్తిత్వం ఆయనది

## ఇడెం రాధా శ్రీను సేవలకు లేదు కుడి ఎడమ

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి పట్టం కట్టేందుకు సిద్ధమైన వెల్లంకి జనం

**రామన్నపేట డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

వెల్లంకిలో ఆయన అంటేనే ఒక ఆపన్న హస్తం అని పేరు, పేదోళ్లకు పెద్దన్న.. ఆయనే ప్రముఖ చేనేత పారిశ్రామిక వేత్త ,అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఇడెం రాధా శ్రీనివాస్... సామాజిక సేవలో ముందు వరసలో ఉంటారు. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యకిగా ఆయనకు పేద, మధ్యతరగతి ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసు. ఆయనకు గ్రామం అన్నా.. గ్రామంలోని ప్రజలన్నా.. ఎంతో ప్రీతి తాను సంపాధించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఎప్పటికప్పుడు ఆలోచించే వ్యక్తి ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య రాధను బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దించారు. వెల్లంకి అభివృద్ధి ప్రదాత తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి సహకారంతో పాటు ప్రజల ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండటంతో ఆయన గెలుపు లాంఛన ప్రాయంగానే మారిందని అంతా అనుకుంటున్నారు. ఇడెం స్వరూపా సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఆయన పలు సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని ప్రజలకు వాటర్ డ్రింకింగ్ క్యాన్లు, పేదలకు దుప్పట్లు పంపిణీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హై స్కూల్ విద్యార్థులకు టై,బెల్టు ఇతర మెటీరియల్ పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. గ్రామంలో స్వాగత తోరణాలు(ఆర్చ)నిర్మించారు. గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలకే కాకుండా జిల్లాలో ఉన్న కొన్ని దేవాలయాలకు దీపం నూనె అందిస్తూ వస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండగకు బట్టలు పెడతూ వస్తున్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పెళ్లిలు పేరంటాలకు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డును ప్రధానం చేశారు. ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఈయన ఓ నేతన్న కథ అనే సీడీని కూడా ఆవిష్కరింప చేశారు. చేనేత సమస్యలపైన ఛలో డిల్లీ వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్తర అమెరికాలో జరిగిన ప్రపంచ పద్మశాలీ సదస్సుకు గౌరవ అతిథిగా ఈయనకు స్వాగత కూడా లభించింది. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం సేవా గుణం కలిగిన ఇడెం శ్రీనుకే తమ మద్దతు అంటు వెల్లంకి గ్రామ ప్రజలు ముక్త కంఠంతో అంటున్నట్లుగా తెలుస్తోంది. ఏ పదవి లేకుండానే ప్రజల బాగోగులు ఆలోచిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఇడెం శ్రీను ఇక సర్పంచిగా అవకాశం ఇస్తే అన్ని విధాల అండగా ఉంటాడని గ్రామ ప్రజలు చెబుతున్నారు.







# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## జనంపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి

రామన్నపేట,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 11

గ్రామ అభివృద్ధి కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని జనంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజా అంజిరెడ్డి తెలిపారు. గురువారం నాడు ఉదయం వాడవాడలా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తెచ్చి పనిచేస్తానని, అభివృద్ధి పనులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, గ్రామంలో ఉండే పేద ప్రజలకు వైద్య ఖర్చు కు ఎల్ఓసి, కళ్యాణ లక్ష్మి,



ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని కార్యక్రమాలను ప్రజలకు అందేలా చేస్తానని అన్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అల్లాపురం అభివృద్ధి నా లక్ష్యం.. పల్లవి వెంకటరెడ్డి



**చౌటుప్పల్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్లాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అర్థ పల్లవి- వెంకటరెడ్డి గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లవి గ్రామస్తులను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "అల్లాపురం గ్రామంలో సమస్యలు లేకుండా, అందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాను. పార్టీ తేడాలు లేకుండా, పార్టీలకు అతీతంగా విపక్షతవకుండా లేకుం పార్టీలకు అతీతంగా విపక్షత చూపకుండా సేవ చేస్తానన్నారు. అవినీతి రహితంగా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని చెప్పారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి దిశగా తీసుకెళ్లేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారం మా ప్రధాన లక్ష్యం : పూలనగారి నాగేశ్వరిఅశ్విని కుమార్

## ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మిస్తామని హామీ



**చౌటుప్పల్, డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి ) :**

గ్రామ సమస్యల పరిష్కారం మా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్%-%టిడిపి బలపరిచిన పీపల్ పహాడ్ సర్పంచ్ అభ్యర్థి పూలనగారి నాగేశ్వరి%-%అశ్విని కుమార్ తెలిపారు.గురువారం ఆమె కార్యకర్తలు, స్థానిక నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. గ్రామస్తులను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారుఈ సందర్భంగా నాగేశ్వరి%-%అశ్విని కుమార్ మాట్లాడుతూ పీపల్ పహాడ్ గ్రామాన్ని అభివృద్ధి దిశలో నడిపించేందుకు సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని చెప్పారు. స్థానికంగా నివాస ఉంటూ గత 15 సంవత్సరాలుగా ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తన ఆపదగా భావించి సహాయం అందిస్తున్నారని గుర్తు చేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇండిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, వీధి లైట్లు నిర్మించడం మా బాధ్యత అని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధిలో కొత్త చైతన్యం తీసుకురావడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ ప్రచారంలో గ్రామస్తులు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు.

# ఆదరించండి.. గ్రామాన్ని ఆధునికీకరిస్తాః గుంటిపల్లి సర్పంచ్ అభ్యర్థి రూపని పుష్పాలత కృష్ణయ్య

**నిడమనూరు,డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):**





ఆదరించండి గ్రామాన్ని ఆధునికీకరిస్తా అంటూ గుంటిపల్లి సర్పంచ్ అభ్యర్థి రూపని పుష్పాలత కృష్ణయ్య గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫుట్ బాల్,ఆరో వార్డు,గౌను గుర్తులకు ఓటేసి తనను సర్పంచ్ ,వార్డు సభ్యులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా దృష్టిసారిస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికీ శుద్ధిజలాలు నిరంతరంగా అందించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. విద్యావంతుడైన అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామం ప్రగతి పథం వైపు నడుస్తుందన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న కుటుంబాలకు రావాల్సిన పరిహారం, నివేశన స్థలాలు ఇప్పించడం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. పేరుతో ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్న విషయాలను ఓటర్లకు వివరించారు

# అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేస్తా : సుగురు స్వాతి వెంకటనారాయణ

## పరుసు గుర్తుపై ఓటు వేసి గ్రామ సమగ్ర అభివృద్ధి కృషి చేయండి

నిడమనూరు,డిసెంబర్ 11(ప్రజా జ్యోతి )ఃగుంటిపల్లి గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుగురుస్వాతి %-%వెంకట నారాయణ తెలిపారు. గురువారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుగురుస్వాతి %-%వెంకటనారాయణ పరుసు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత గుంటిపల్లి సర్పంచ్ అభ్యర్థి సుగురు స్వాతి భర్త గతంలో సుగురు వెంకటనారాయణ మొదటి వార్డు ఏకగ్రీవంగా పనిచేసిన అనుభవం గ్రామాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.గ్రామంలోనే నివాసముంటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా ఉపయోగిస్తానని చెప్పారు.మూల్యమైన ఓటు పరుసు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో కల్పించాలంటూ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

## గ్రామాభివృద్ధికి పాటుపడతా

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోపతి లలితమ్మ

అనంతగిరి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):

గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోపతి లలితమ్మ తెలిపారు. ఈనెల 14న జరగబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఆమె ఉన్నారు. అధిక మెజార్టీతో తనను గెలిపిస్తే నిత్యం ప్రజాసేవకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతానని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కూడా అనూహ్య రీతిలో ఆ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టుగా బిఆర్ఎస్ జండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమీనాబాద్ గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అవగాహన దిశలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ భవిషత్ ను నిర్ణయిస్తాయని తప్పకుండా రాబోయే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ జండా ఎగురుతుందని చెప్పారు. బిఆర్ఎస్ హయంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరును వారు ఖండించారు.గ్రామంలో కూడా బి ఆర్ ఎస్ అభ్యర్థిగా విజయం సాధించి నూతన ప్రజాసేవ ఒరవడికి శ్రీకారం చుడతానని వారు తెలిపారు. ప్రజాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలుస్తారని విజయాన్ని చేకూరుస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం ముంబరంగా గ్రామంలో ప్రచారాన్ని మొదలుపెట్టారు



# సర్పంచ్ ఎన్నికల్లో కొత్త వరులు.. గ్రామాభివృద్ధికి శుభారంభం

## 16 కాంగ్రెస్ పార్టీబీ 4 బి ఆర్ ఎస్‌బీ 3 స్వతంత్రంబీ1 బిజెపి కైవసం

## గ్రామాలను అభివృద్ధి పూలదండతో ముందుకు తీసుకెళ్తాం

**తుంగతుర్తి, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):**

తాజాస్థానిక ఎన్ని సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదాలు గెలిచి వచ్చిన అభ్యర్థులు ప్రజల ముందు ప్రమాణ స్వీకారం చేస్తూ గ్రామ సేవను తమ జీవిత లక్ష్యంగా ప్రకటించారు. గ్రామ అభివృద్ధికి అందరీ చేతులు కలుపుతూ ముందుకు సాగుతామని విజేతలు తెలిపారు. ప్రజలు అందించిన తీర్పును తమకు అందిన పెళ్లి ముహూర్తంలా శుభసంకేతంగా భావిస్తున్నామని, గ్రామానికి కొత్తదశ ప్రారంభమవుతుందని, విజేతలు పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు గెలిచిన అభ్యర్థులు వీరే.... తుంగతుర్తి మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీ లో (1) అన్నారం కుంచాల శ్రీనివాస్ రెడ్డిబీ బిఆర్ఎస్ పార్టీ (2) బాపన్బాయి తండా బికోజి కాంగ్రెస్ పార్టీబీ (3) బండ రామారం కోరు కొప్పుల నరేష్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థిబీ (4) దేవుని గుట్ట తండా గుగులోతు స్వాతి కాంగ్రెస్‌బీ (5) గానుగుబండ మాతంగి వెంకటమ్మ బిఆర్ఎస్:(6) గొట్టిపర్తి చిలుకల మంజుల వెంకన్న కాంగ్రెస్‌బీ (7) గుడి తండా గుగులోతు ఝాన్సీ కాంగ్రెస్‌బీ (8) కరివిరాల మోర సంధ్య కాంగ్రెస్‌బీ(9) కాశి తండా జాటోతు పూలమ్మ కాంగ్రెస్‌బీ (10) కేశవపురం మిరియాల శీను స్వతంత్ర అభ్యర్థిబీ (11) కొత్తగూడెం.. రమేష్ బిఆర్ఎస్‌బీ(12) మానాపురం నాగమ్మ శీను నాయక్ కాంగ్రెస్‌బీ (13) మంచ్య తండా రామదాసు కాంగ్రెస్‌బీ(14) రామన్నగూడెం తండా రాజశేఖర్ స్వతంత్ర అభ్యర్థిబీ (15) రావులపల్లి చింతకుంట్ల మనోజ్ బిఆర్ఎస్‌బీ(16) రావులపల్లి ఎక్స్ రోడ్ తండా రాము నాయక్ కాంగ్రెస్‌బీ (17) సంగెం కలకోట్ల మల్లేష్ కాంగ్రెస్‌బీ (18) సింగారం తండా గుగులోతు సుధాకర్ కాంగ్రెస్‌బీ (19) సూర్య తండా లాకావత్ రాజు భాయ్ కాంగ్రెస్‌బీ (20) తుంగతుర్తి మల్లెపాక సాయి బాబా బిజెపిబీ (21) తూర్పు గూడెం దాసరి శ్రీను కాంగ్రెస్ ఏకగ్రీవంబీ(22) వెలుగుపల్లి సోలిపురం అశ్విని రెడ్డి కాంగ్రెస్‌బీ (23) వెంపటి తప్పట్ల ఎల్లయ్య బిబీ (24) ఏనకుంట తండా బానోతు రమేష్ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా నేడు ఫలితాలు విడుదల కాగా 16కాంగ్రెస్ పార్టీ,4 బి ఆర్ ఎస్‌బీ 3 స్వతంత్రం 1బీబిజెపి పార్టీలు గెలుపొందాయి. అత్యధిక ఓట్లు బిజెపి అభ్యర్థి మల్లెపాక సాయిబాబా కు1789, ఓట్లు రాగా అత్యల్పం కరివిరాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 2 ఓట్లు రావడం గమనార్హం.

# కాంగ్రెస్ జెండా రెడ్లకుంటలో ఎగరడం ఖాయం: చింతాబాబు మాదిగ గర్జన

## రెడ్లకుంట కాంగ్రెస్ వైపు మొగ్గింది కుటుంబరావుకే ప్రజల తీర్పు!

## రెడ్లకుంటలో కాంగ్రెస్ జెండా ఎగరవేయక తప్పదు: ఎమ్మార్పీఎస్ నేత ఏకవాక్యం

## రెడ్లకుంటలో కాంగ్రెస్ జెండా ఎగరేలా చేయాలి : చింతాబాబు మాదిగ

**కోదాడ టౌన్,డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మండలంలోని రెడ్లకుంట గ్రామంలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరాల్సిన సమయం వచ్చిందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతాబాబు మాదిగ స్పష్టం చేశారు. గురువారం గ్రామంలో కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి పోలంపల్లి కుటుంబరావుకు మద్దతుగా గడపగడప తిరిగిన ఆయన ప్రచారంలో



ఊపు నింపారు. ఈ సందర్భంగా చింతాబాబు మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే ఆరు పథకాలు అమవుతాయని ప్రజలకు మరింత చెరువుతాయని ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటే నడిపించింది అన్నారు"ప్రజల నమ్మకానికి నిలబడే నాయకుడు కుటుంబరావు. రెడ్లకుంట అభివృద్ధి ఆగకుండా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి విజయం తప్పనిసరి. గ్రామంలో నడిచిన ప్రతి ఇంటి స్పందనే కాంగ్రెస్ గెలుపు గంట మోగిస్తోంది" అని ధైర్యంగా ప్రకటించారు. గ్రామ ప్రజల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఊహించిన దానికంటే ఎక్కువ ఆదరణ కనిపిస్తోందని, పోలంపల్లి కుటుంబరావు ఘన విజయంతోనే రెడ్లకుంటకు కొత్త దిశ మొదలవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెల ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ, పోలంపల్లి శ్రీను, బండ్ల ప్రసాదు, నరేష్, గోపి, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# దేవలమ్మ నాగారం అభివృద్ధి నా లక్ష్యం : కొండ హారిక

**చౌటుప్పల్, డిసెంబర్ 11( ప్రజా జ్యోతి )**

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ గౌడ్ గురువారం గ్రామంలోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో నేరుగా సమావేశమై, ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ఆకాంక్ష చేశారు. ఈ సందర్భంగా కొండ హారిక మాట్లాడుతూ... గ్రామాభివృద్ధే నా



ప్రధాన లక్ష్యమన్నారు. డిసెంబర్ 17న జరగనున్న ఎన్నికల్లో1వ నంబర్ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలన్నారు. సీసీ రోడ్లు నిర్మించడం, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, వీధిలైట్ల మరమ్మత్తులు వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాలును చేపడతారని ప్రకటించారు. గ్రామంలో సౌకర్యాలను మెరుగుపరచడానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారం, వెండి ధరల దూకుడు

## రెండు లక్షలకు చేరువలో కిలో వెండి

**న్యూఢిల్లీ,**

దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది.




అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.